ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.04.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈరోజు రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనను అభినందించారు.
2. భారతదేశానికి నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా కొనసాగుతామని ఖతార్ తన నిబద్ధతను పునరుద్ఘాటించిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు.
3. నిన్న జరిగిన మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో అస్సాంలో 85.91 శాతం, కేరళంలో 78.27 శాతం, పుదుచ్చేరిలో 89.87 శాతం ఓటింగ్ నమోదైందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.
4. దేశ సాయుధ దళాలు సమగ్రమైన, చురుకైన, సాంకేతికతతో నడిచే యుద్ధ యంత్రంగా ఎదగాల్సిన అవసరం ఉందని సైనిక దళాల సిబ్బంది అధిపతి జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు.

## PM- NITISH KUMAR/HARIVANSH

బీహార్ ముఖ్యమంత్రి, జెడియు జాతీయ అధ్యక్షుడు నితీష్ కుమార్ ఈరోజు రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనను అభినందించారు. నితీష్ కుమార్ దేశంలోని అత్యంత అనుభవజ్ఞులైన నాయకులలో ఒకరని, సుపరిపాలన పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రతిచోటా ప్రతిబింబించిందని సోషల్ మీడియా పోస్ట్ లో మోదీ అన్నారు. బీహార్ అభివృద్ధికి నితీష్ కుమార్ ఎంతో సహకారం అందించారని, ఆయనను మళ్లీ పార్లమెంటులో చూడటం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. నితీష్ కుమార్ దీర్ఘకాల రాజకీయ అనుభవం పార్లమెంటు గౌరవాన్ని మరింత పెంచుతుందని మోదీ విశ్వాసం

వ్యక్తం చేశారు. రాజ్యసభ మాజీ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ రాజ్యసభకు నామినేట్ అయినందుకు ప్రధానమంత్రి ఆయనను కూడా అభినందించారు. హరివంశ్ పత్రికా రంగం, ప్రజా జీవితానికి అమూల్యమైన సహకారం అందించారని, ఆయన మేధావి, ఆలోచనాపరుడని మోదీ అన్నారు.

**NSD**

## RS-HARIVANSH OATH

రాజ్యసభ సభ్యునిగా కొత్తగా నియమితులైన హరివంశ్ చేత రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన హిందీ భాషలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జగత్ ప్రకాష్ నడ్డా, అర్జున్ రామ్ మేఘువాల్, రామ్ నాథ్ ఠాకూర్ పాల్గొన్నారు.

**NSD**

## HARDEEP PURI- QATAR

భారతదేశానికి నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా కొనసాగుతామని ఖతార్ తన నిబద్ధతను పునరుద్ఘాటించిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు. దోహాలో ఈరోజు ఖతార్ ఇంధన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, ఖతార్ ఎనర్జీ సీఈఓ సాద్ షెరిడా అల్-కాబీతో చర్చలు జరిపిన అనంతరం పూరీ ఈ విషయం చెప్పారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, సాంస్కృతిక సంబంధాలపై చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, స్థిరత్వం త్వరగా నెలకొంటాయని ఇరుపక్షాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణను భారత్, ఖతార్ లు స్వాగతించాయి.

**NSD**

## REV.GOVT-WEST ASIA BRIEF

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో దేశంలోని విద్యుత్, ఇంధన అవసరాలను తీర్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి పియూష్ సింగ్ మాట్లాడుతూ… అన్ని థర్మల్ పవర్ ప్లాంట్లు తగినంత బొగ్గు నిల్వలతో పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని చెప్పారు.

రాబోయే మూడు నెలల్లో థర్మల్, సోలార్, గాలి, హైడ్రో గ్యాస్ రంగాలలో 22 వేల మెగావాట్ల విద్యుత్ సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు.

**S/B-PIYUSH SINGH**

పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... దేశంలో ఎల్‌పిజి, ఇంధన సరఫరా స్థిరంగా ఉన్నాయని, పెట్రోల్, డీజిల్ తగినంత అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా కొరత లేదని తెలిపారు. గత నెల 14వ తేదీ నుంచి లక్షా ఆరు వేల టన్నుల కమర్షియల్ ఎల్‌పిజిని పంపిణీ చేసినట్లు తెలిపారు. దేశీయ సహజ వాయువు వినియోగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు ఎల్‌పిజి నుండి PNG కి మారాలని కోరారు.

**S/B-SUJATA SHARMA**

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... పశ్చిమాసియాలో పరిణామాలను దేశం నిశితంగా గమనిస్తోందని, ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి మంత్రులు గల్ఫ్ దేశాలను సందర్శిస్తున్నారని చెప్పారు.

**S/B- RANDHIR JAISWAL**

ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముఖేష్ మంగళ్ మాట్లాడుతూ... ఆ ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, గత 24 గంటల్లో భారత జెండా ఉన్న నౌకలకు సంబంధించి ఎటువంటి ప్రమాదం జరగలేదని చెప్పారు.

**NSD**

## ECI- FINAL POLL DATA

నిన్న జరిగిన మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో అస్సాంలో 85.91 శాతం, కేరళంలో 78.27 శాతం, పుదుచ్చేరిలో 89.87 శాతం ఓటింగ్ నమోదైంది. అస్సాం, పుదుచ్చేరిలలో అత్యధిక పోలింగ్ శాతం నమోదైంది. గతంలో అస్సాంలో 2016 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 84.67 శాతమే అత్యధికం కాగా, పుదుచ్చేరిలో 2011 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 86.19 శాతం అత్యధికంగా ఉండేది. అస్సాం, కేరళ, పుదుచ్చేరిలలో అత్యధిక మహిళా ఓటర్ల

భాగస్వామ్యం కూడా నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. అస్సాంలో మహిళా ఓటర్ల శాతం 86.50 గా, కేరళలో 81.19 గా, పుదుచ్చేరిలో 91.40 శాతంగా నమోదైంది.

**ASSAM-RE-POLLING**

అస్సాంలోని శ్రీభూమి జిల్లాలో ఒక పోలింగ్ కేంద్రంలో కేంద్ర ఎన్నికల సంఘం రీ పోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. నిన్న కరీంగంజ్ నార్త్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బేబీలాండ్ హై ఇంగ్లీష్ స్కూల్ పోలింగ్ స్టేషన్‌లో జరిగిన పోలింగ్‌ను కమిషన్ రద్దు చేసింది. రీ-పోలింగ్ రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది. అస్సాం శాసనసభలోని మొత్తం 126 నియోజకవర్గాలకు నిన్న పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.

**NSD**

**REV. JAISHANKAR-MAURITIUS**

మారిషస్‌లోని పోర్ట్ లూయిస్‌లో జరిగిన 9వ హిందూ మహాసముద్ర సదస్సు సందర్భంగా వివిధ దేశాల నాయకులతో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. డాక్టర్ జైశంకర్ మారిషస్ అధ్యక్షుడు ధరమ్‌బీర్ గోఖూల్‌ను కలిశారు. రెండు దేశాల మధ్య స్నేహాన్ని, భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే నిబద్ధతను ప్రతిబింబించిందని మంత్రి పేర్కొన్నారు. అలాగే మాజీ మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జుగ్నాథ్‌తో కూడా జైశంకర్ సమావేశమయ్యారు.

**NSD**

**RAJNATH-SONAM WANGCHUK**

1999 కార్గిల్ యుద్ధ వీరుడు, మహావీర చక్ర అవార్డు గ్రహీత కల్నల్ సోనమ్ వాంగ్‌చుక్ (రిటైర్డ్) మృతి పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆపరేషన్ విజయ్ సమయంలో ఆయన చూపిన సాహసోపేతమైన చర్యలను రాజ్ నాథ్ సింగ్ స్మరించుకున్నారు.

**NSD**

**CDS-RAN SAMVAD**

దేశ సాయుధ దళాలు సమగ్రమైన, చురుకైన, సాంకేతికతతో నడిచే యుద్ధ యంత్రంగా ఎదగాల్సిన అవసరం ఉందని సైనిక దళాల సిబ్బంది అధిపతి జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. బెంగళూరులో ఈరోజు జరిగిన 'రణ్ సంవాద్' సెమినార్ ముగింపు సమావేశంలో చౌహాన్

ప్రసంగిస్తూ... ఆధునిక యుద్ధం సంప్రదాయ సరిహద్దులను దాటి వేగంగా మారుతోందని అన్నారు. రక్షణ రంగంలో 'మేక్ ఇన్ ఇండియా' చొరవను ఆయన ప్రశంసించారు. 2027 రణ్ సంవాద్ సెమినార్‌కు భారత నౌకాదళం ఆతిథ్యం ఇస్తుందని ప్రకటించారు.

**NSD**

**SHUKLA EP-I 10.042026**

**PM- NITISH KUMAR/HARIVANSH**

Prime Minister Narendra Modi today congratulated Bihar Chief Minister and JDU National President Nitish Kumar on taking oath as a Member of Rajya Sabha. In a social media post, Mr Modi said that Nitish Kumar is one of the most experienced leaders in the country and his commitment to good governance has been appreciated everywhere. The Prime Minister noted that Mr Kumar has made an indelible contribution to the development of Bihar and it will be a great pleasure to see him in Parliament once again. Mr Modi also showed confidence that Mr Kumar's long political experience will further enhance the dignity of Parliament. The Prime Minister also congratulated former Deputy Chairman of Rajya Sabha, Harivansh for being nominated to the Rajya Sabha. Mr Modi said that Mr Harivansh has made invaluable contributions to journalism and public life and is a respected intellectual and thinker. The Prime Minister added that with his profound thoughts and insights, Mr Harivansh has enriched the proceedings of the House over the past few years.

**AKSHIT/VISHNU/1429**

**BS EP-I 10.04.2026**

**RS-HARIVANSH OATH**

Rajya Sabha Chairman CP Radhakrishnan administered oath to newly nominated member Harivansh today. He took oath in the Hindi language. Union Ministers including Nirmala Sitharaman, Jagat Prakash Nadda, Arjun Ram Megwal and Ram Nath thakur were present on the occasion.

**<><><>SAKLEN/1604**

**BS EP-1 10.04.2026**

**REV.GOVT-WEST ASIA BRIEF**

The government has said that it has successfully met the peak demand of electricity and energy requirements of the country amid the West Asia crisis. During the inter-ministerial briefing in New Delhi today, Additional Secretary of Ministry of Power Piyush Singh said that all thermal power plants are running in full capacity with adequate coal stocks. He said

that the government is planning for power capacity addition of 22 thousand mega watts across thermal, solar, wind, and hydro gas in next three months.

**(S/B-PIYUSH SINGH)**

Joint Secretary in Ministry of Petroleum and Natural Gas Sujata Sharma said, domestic LPG and fuel supply is stable in the country. Ms Sharma assured that there is sufficient availability of petrol and diesel, and no dryout has been reported. She said that one lakh and six thousand tonne commercial LPG has been delivered since 14th of last month. She said that more than one lakh LPG cylinders weighing five kilogram are being sold everyday. Ms Sharma said that domestic natural gas use is being prioritised and people are urged to shift from LPG to PNG for efficiency.

**(S/B-SUJATA SHARMA)**

External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that country is closely following developments in West Asia, with ministers visiting Gulf countries to strengthen energy security. He said that the country is deeply concerned by reports of a large number of civilian casualties in Lebanon and assured that the Indian Embassy in Lebanon is in close touch with the Indian community for their safety and security. He said that the country has always emphasized the protection of civilians as the foremost priority. Mr Jaiswal also underlined the importance of observing international law and respecting the sovereignty and territorial integrity of states.

**(S/B- RANDHIR JAISWAL)**

Additional Secretary in the Ministry of Ports, Shipping and Waterways, Mukesh Mangal said that all Indian seafarers in the region are safe and there has been no incident involving an Indian-flagged vessel in the past 24 hours. He added that the ministry has facilitated the safe repatriation of more than 1 thousand 927 Indian seafarers so far, including 124 in the last 24 hours. He assured that the Ministry is coordinating with the Ministry of External Affairs, Indian missions, and maritime stakeholders to ensure seafarer welfare and uninterrupted maritime operations.

**(S/B- MUKESH MANGAL)**

**<><>ANAND/RISHU/1651 HRS**

**BS EP-I 10.04.2026**

**HARDEEP PURI- QATAR**

Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri today said

that Qatar has reaffirmed its commitment to remain a reliable energy supplier to India. Mr Puri said this after holding discussions with the Qatar Minister of State for Energy Affairs, and President and CEO of Qatar Energy Saad Sherida Al-Kaabi in Doha. In a social media post, Mr Puri said that during the meeting, both sides discussed all aspects of the strategic relations between the two countries, including high level engagements, trade, investment, energy, culture and people-to-people relations. He said that the two sides also expressed hope for early return of peace and stability in the West Asia region. He noted that both India and Qatar welcomed the two-week ceasefire agreed between the US and Iran. India and Qatar highlighted the importance of an early end to disruption in global energy supplies and restoration of normalcy. Mr Puri said that both sides further emphasized the need for unimpeded freedom of navigation and the global flow of commerce to maintain global supply chains.

**<><><> VISHNU/1659 HRS**

**BS EP-I 10-04-2026**

**REV. JAISHANKAR-MAURITIUS**

External Affairs Minister Dr S Jaishankar today held a series of bilateral meetings with leaders of various countries on the sidelines of ninth Indian Ocean Conference in Port Louis, Mauritius. Dr Jaishankar called on Mauritius President Dharambeer Gokhool. In a social media post Dr Jaishankar said their conversation reflected the warmth of friendship and the steadfast commitment to further advancing partnership between the two nations. Dr Jaishankar also met the former Mauritius Prime Minister and leader of Militant Socialist Movement party Pravind Kumar Jugnauth. He appreciated the leader's strong commitment to India-Mauritius partnership.

**The External Affairs Minister met the Foreign Minister of Seychelles Barry Faure.** Dr Jaishankar said that India is committed to supporting Seychelles in meeting current economic challenges. He also welcomed the steps in implementing the India-Seychelles Special Economic Package. Further, he also held a conversation with Bhutan's Foreign Minister DN Dhungyel. Dr Jaishankar said that the unique and time-tested India-Bhutan partnership is continuing to progress and prosper.

**<><><>PRIYA/1726 HRS**

**BS::RZ EP-I 10.04.2026**